BHARATH SAMACHAR DIGITAL

1, ఫిబ్రవరి 2026, ఆదివారం

భారత్ సమాచార్

# 21 మందికి వెట్టి చాకిరి నుంచి విముక్తి: సబ్‌కలెక్టర్ అజయ్‌కుమార్



**భారత్ సమాచార్, కర్నూలు జిల్లా**: ఆదోని మండలం కపటి గ్రామంలోని ఇటుకల బట్టీలో వెట్టి చాకిరి పరిస్థితుల్లో పనిచేస్తున్న ఒడిశా, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాలకు చెందిన 21 మందిని ప్రభుత్వ శాఖల సమన్వయంతో విముక్తి చేసినట్లు ఆదోని సబ్ కలెక్టర్ అజయ్ కుమార్ తెలిపారు. వీరిలో 16 మంది పెద్దలు, 5 మంది మైనర్లు ఉన్నారని పేర్కొన్నారు. బాధితులకు ప్రభుత్వం తరపున రిలీజ్ సర్టిఫికెట్లు అందజేసి, వారికి రావాల్సిన వేతనాలు పూర్తిస్థాయిలో చెల్లించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు, అలాగే వారి స్వగ్రామాలకు పంపేందుకు అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నట్లు వివరించారు. వెట్టి చాకిరి నేరమని, ఇటువంటి ఘటనలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని ఆయన హెచ్చరించారు.